విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించండి : ఎమ్మెల్యే



విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వైద్యశాఖాధికారులతో ఎమ్మెల్యే మేకపాటి సమీక్షఆత్మకూరు నియోజకవర్గంలో ప్రజలకు సేవలు అందిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన మౌలిక వసతులపై వైద్యాధికారులు, వైద్యసిబ్బంది ప్రధానంగా దృష్టి సారించాలని, ప్రజలకు నిరంతరం ప్రభుత్వ వైద్యశాలల్లో సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం నెల్లూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, డీసీహెచ్ యస్ రమేష్ నాథ్, ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, నియోజకవర్గ పరిధిలోని పీహెచ్ సీల వైద్యులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ వైద్యశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా మంజూరు కావాల్సిన ఆరోగ్య పరికరాల, వైద్యసామాగ్రి, అభివృద్ధి పనుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్యశాలలకు అవసరమైన వైద్యసామాగ్రి, ఇతర అభివృద్ధి పనులు ప్రభుత్వం తరపున మంజూరు కావాల్సిన మేరకు నివేదికలు అందచేయాలని, మిగిలినవి ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం సహకారంతో సమకూరుస్తామన్నారు.పీహెచ్ సీలలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను జాబితాలను అందచేస్తే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఖాళీల భర్తీకి సహకరిస్తామని, ప్రతి ఒక్కరికి ప్రభుత్వ వైద్యం నిరంతరం అందేలా అందరూ కృషి చేయాలని సూచించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వివిధ గ్రామాలలో దివ్యాంగులు సదరం సర్టిఫికేట్ల కోసం తమ దృష్టికి తీసుకు వస్తున్నారని, ఈ విషయమై ప్రధానంగా దృష్టి సారించాలని కోరారు.

పుట్టినరోజు సందర్భంగా గిరిజనులకు దుప్పట్లు భోజనం పంపిణీ

విశాలాంధ్ర - జలదంకి : చిన్నారి ప్రళయ కావేరి పరమేశ్వరి దేవి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో గిరిజనులకు దుప్పట్లు చికెన్ బిర్యానీ ప్యాకెట్లను పంపిణీచేశారు. హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీ భాషకి మిత్రులు ప్రళ య కావేరి మల్లి కార్జున, నరసమ్మ దంపతుల మనుమ రాలు పరమేశ్వరి దేవి. పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రమైన జలదంకి లోని స్థానిక కాలువ కట్ట మీద నివసించే గిరిజనులకు భోజనంతో పాటు దుప్పట్లను అందజేశారు. ఈ సంద ర్భంగా ఘనీ భాష మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని సమా జంలోని ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. చిన్నారి పరమేశ్వరి దేవి నిండు నూరేళ్ల ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఘనీ భాష, సలహాదారు చేవూరు ప్రభయ్య, ఉపాధ్యక్షులు విజయ్, సంస్థ సభ్యులు షేక్ చాలా భాయ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీలో గుర్తింపు

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం కోవూరు నియోజకవర్గ ఇంచార్జ్ పోలంరెడ్డి దినేష్‌కు మార్‌రెడ్డి ఆశీ స్సులతో సోషల్ మీడియాలో మూడు స్టేజిలో పూర్తి చేసినందుకు రాష్ట్ర పార్టీ గుర్తించి నాకు పంపిన తెలుగుదేశంపార్టీ చిహ్నం, ప్రశంస పత్రం మన కోవూరు నియోజకవర్గ అభి వృద్ధి ప్రదాత మాజీ శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి చేతుల మీదకు అందుకో వడంజరిగి నది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మండల అధ్యక్షుడు ఎంవి శేషయ్య, నెల్లూరు పార్లమెంట్ రైతు అధ్యక్షుడు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, బత్తులహరికృష్ణ ,బండ్ల కొండయ్య మరియు మండల ముఖ్య నేతలు పాల్గొన్నారు

సిపిఐ బస్సు యాత్రకు స్వాగతం పలికేందుకు నెల్లూరుకు తరలివెళ్లిన సిపిఐ శ్రేణులు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ ఆధ్వర్యంలో నెల్లూ రు నగరానికి చేరుకుంటున్న సందర్భంగా స్వా గతం పలికేందుకు కందుకూరు మంగళవా రం భారీగా నెల్లూరు నగరానికి తరలి వెళ్లారు స్థానిక సిపిఐ కార్యాలయం నుండి భారీగా చేరుకున్న సిపిఐ నాయకులు కార్యకర్తలు బస్సుల్లో నెల్లూరుకు నినాదాలు చేస్తూ తరలి వెళ్లారు.

ప్రతి గడపలో సంక్షేమ కాంతులు

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవ రత్న పథకాల ద్వారా గడపగ డపలో సంక్షేమ కాంతులు కనిపిస్తున్నాయి ప్రజా సంక్షేమ ధ్యేయంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన కొనసాగుతుంది అని కోవూరు శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు నగర పంచాయతీ పరిధిలోని రామచంద్రపురం 20వ వార్డులో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రతి గడపకు వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి బుక్లెట్లో అందజేశారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి కౌన్సిలర్లు మల్లారెడ్డి చీరల ప్రసాద్ యాదవ్ యానా దిరెడ్డి అనంతమ్మ జయంతి చలంచర్ల శ్రీదేవి శివ కుమార్‌రెడ్డి సత్యనారాయణ జొన్నవాడ దేవస్థా నం చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు ఐకెపి ఎపిఎం లలిత వైసిపి నాయకులు చెర్లో సతీష్ రెడ్డి మల్లారెడ్డి రెడ్డిపాలెం సర్పంచ్ వెంకట రమణారెడ్డి చిన్న అల్లాబక్షు చలంచర్ల పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

సిద్దవరం పాఠశాలలో తెలుగు బాషా దినోత్సవం వేడుకలు

తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి

విశాలాంధ్ర - రాపూరు: తెలుగు భాషను వాడుక భాషలోకి తీసుకొచ్చేందుకు ఒక ఉద్య మం సుమారు 30 సంవత్సరాల పాటు కృషి చేసిన తెలుగు భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి అని సిద్దవరం మెయిన్ ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుని సయ్యద్ షకీలా పేర్కొన్నారు. రాపూరు మండలం సిద్దవరం గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలల్లో మంగళవారం తెలుగు భాష దినోత్స వ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా గిడుగు రామ మూర్తి చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు ఎస్.కె. యం.గౌస్మహిద్దీన్ పాల్గొన్నారు.

తెలుగు భాషా వైతాళికుడు గిడుగురామ్మూర్తి : సిడిపీఒ

విశాలాంధ్ర - బిట్రగుంట: ఆధునిక తెలుగుభాషావైతాళి కులైన వీరేశలిం గం పంతులు గురజాడ అప్పారావులతోపాటు గిడుగు రామ్మూర్తి కూడా ఒకరిని ,నాటి బ్రిటిష్ పాలనలోనే ఆయన తెలుగు భాషసా హిత్యానికి మెచ్చి రావు సాహెబ్బిరుదు ప్రదానం చేయడంతో పాటు 1933లోకైసర్ ఈహింద్ మెడల్ ప్రధానం చేసిందని కావలి సిడిపిఓసౌజన్య బోగోలులో అన్నారు బోగోలు మేజర్ పంచాయతీ లోనిరాజావీధి అంగనవాడికేంద్రంలో మంగళ వారం ఏర్పాటుచేసిన గిడుగురా మ్మూర్తి సంస్మరణ కార్యక్రమంలో ఆమె పాల్గొనిఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు అనంతరం బోగోలుమండలంలోనికార్యకర్తలు సహా యకు లకు ఒక్కొక్కరికిరెండు జతల వంతునస మదుస్తులు పంపిణీ చేశారు.పైకార్యక్రమంలో ఐసిడిఎస్ మండలవిస్తరణాధికారి కోటేశ్వరి అంగన్వాడికా ర్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర - ముత్తుకూరు : తిరుగు భాషా దినోత్సవం సందర్భంగా స్థానిక ఈదురు ఈశ్వరమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా మంగళవారం నిర్వహించారు. తెలుగు భాషా దినోత్సవం, తెలుగు భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రధానోపాధ్యాయుడు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి, జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్చంద్ చిత్ర పటానికి పూలమాలవేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు సంస్కృతిని తెలియజేసే వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొ న్నారు గెలు పొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి, నూర్జహాన్,సుమతి, ఫిజికల్ డైరెక్టర్ శేషయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని పలు పాఠశాలల్లో కూడా తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

నిబంధనలమేరకు ఓటర్లజాబితా సవరణ ప్రక్రియ పూర్తిచేయాలి :కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు ఓటర్లజాబితాసవరణ ప్రక్రియపూర్తి చేయాలని లేకుంటే ఇబ్బందులు ఎదుర్కొంటారని జిల్లాకలెక్టర్ ఎంహరి నారాయణన్ ఎన్నికలఅధికారులను హెచ్చరించారు. కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచి ఈఆర్వోలు, ఎఇఆర్వోలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ జాగ్రత్తగా చేయకపోతే ఇబ్బందులు ఎదుర్కొంటారని సున్నితంగా హెచ్చరించారు. ఎన్నికల అధికారులు ఫామ్ సెవెన్ సేకరించడం పూర్తిచేయాలని, పోలింగ్ కేం ద్రాల రేషనలైజేషన్ త్వరగా పూర్తిచేయాలని సూచిం చారు. ఇంటింటి సర్వేలో సేకరించిన సమా చారం మేరకు అన్ని రకాల ఓటర్ క్లెయ ములు, అబ్జెక్షన్లను పూర్తిచేయాలని సూచిం చారు. డెత్, షిఫ్టెడ్ ఓట ర్లకు సంబంధించి నిశితంగా రీ వెరిఫికేషన్ చేపట్టా లన్నారు. ఎన్ని కల సంఘం నియమ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ ఓటరు సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల అధికారులు అందరూ ప్రధానంగా ఫామ్ 7 సేకరణ, డిస్పోజబుల్ ఆఫ్ ఫార్మ్స్, డిలేషన్‌కు సంబంధించి వెరిఫికేషన్, పోలింగ్ కేంద్రాల రేషనలై జేషన్ ప్రక్రియ అంశాలపై ప్రత్యేక దృష్టి 4 రోజులలో పూర్తి చేయాలన్నారు. చివరిరోజు వరకూ జాప్యం చేయకుండా ఫార్మ్స్ సేకరించాలని,సేకరించిన అన్నిఫామ్స్ కూడా మూడేళ్లపాటు భద్రపరిచేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ కాన్ఫరెన్స్లో డిఆర్వో వెంకట నారాయణమ్మ, ఎలక్షన్ డీటీ ఆషర్ పాల్గొన్నారు.

జోయాలుక్కస్‌లో ఘనంగా ఓనమ్ పండుగ సంబరాలు

విశాలాంధ్ర - నెల్లూరుటౌన్: తెలుగువారికి సంక్రాంతి ఎంత పెద్ద పం డుగో ఎలాగో..మళయాలీలకు ఓనం కూడా అంత ప్రత్యేకమైనది. పాతాళంలో ఉన్న మహాబలిని ఆహ్వా నిస్తూ పదిరోజుల పాటూ వైభవంగా జరు పుకునే పండుగ ఇదిఈ సందర్భంగా నెల్లూరు జోయలుకాస్‌లో ఓనమ్ సంబరాలు అంబరాన్ని అంటాయిఅదేవిధంగా ఆటపాటలతో సందడి చేశారు.అనంతరం జోయాలుక్కాస్ మేనేజర్ లివిన్ లేజర్ మాట్లాడుతూ ఓనమ్ జోలికాస్‌లో జరుపుకోవడం చాలా సంతోష కరంగా ఉందని ఇది ప్రతి ఏటా ఇదే విధంగా జోయలుకాస్లో ఓనమ్ నిర్వహిస్తా మని తెలియజేశారు

తెలుగు భాష అమ్మ వంటిది

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: తెలుగుభాషను సరళీకృతం చేసి వ్యావహారిక భాషగా తీర్చిదిద్దేందుకు అవిరళ కృషి చేసిన మహనీ యుడు గిడుగు రామ్మూర్తి పంతులుని జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారికెసదారావుకొని యాడారు. తెలుగుభా షాదినోత్స వాన్నిపురస్కరించుకొని కలెక్టరేట్లోని జిల్లాసమాచార పౌర సంబంధాల అధికారికార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి కార్యాలయ సిబ్బంది పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ అధి కారి నరసింహం, సమాచార కార్యాలయ డిఇశివశంకర్, ఎపిఆర్ ఓర వీంద్రబాబు, ఎవియస్ ఫరీద్ మస్తాన్, సీనియర్ అసి స్టెంట్లు ఖాదర్ మస్తాన్, సువర్ణ,ఫోటోగ్రాఫర్ ఎన్వియస్ యస్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కాకర్ల సురేష్ పెళ్లి కానుక

విశాలాంధ్ర - ఉదయగిరి: స్థానిక పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన ఉన్ని మద్దెల దావీదు రమణమ్మ కుమార్తె సంధ్య వివా హానికి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల చారి టబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ హాజరై నూతన దంప తులను ఆశీర్వ దించి 10 వేలు రూపాయలు పెళ్ళికానుక అంద జేశారు.మండలంలోని వీరారెడ్డి పల్లి గ్రామంలో అంగవైకల్యంతో బాధపడుతున్న ఉన్ని మద్దెల బాలనాగమ్మను పరామర్శించి 5 వేలు రూపాయలు ఆర్థికసాయం చేశారు.ఈ కార్యక్రమంలో మన్యం పెద్ద వెంకయ్య కాకర్లచారి టబుల్ ట్రస్ట్‌ప్రతినిధిజల్సాయాదవ్ గ్రామ స్తులు పాల్గొన్నారు

నాణ్యమైన విద్య కోసం జాతీయ టాలెంట్ టెస్ట్

- ఆసక్తి కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర -నెల్లూరు సిటీ: పోటీ పరీక్షలకు అనుగుణంగా విద్యార్థులు నాణ్యమైన విద్య కోసం ఆకాష్ ఇన్స్టిట్యూట్ అందిస్తున్న, జాతీయ స్కాలర్షిప్ (ఆంతే) పరీక్షకు ఆసక్తి కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ నారాయణమూర్తి కోరా రు. నగరంలోని ఆ ఇన్స్టిట్యూట్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1988 సంవత్స రంలో తమ ఆకాష్ బైజ్యూస్‌ను ఢిల్లీలో ప్రారంభించినట్లు తెలి పారు. సుమారు 310 బ్రాంచీలు ఇండియా వ్యాప్తంగా ఉన్నాయని తెలిపారు. మెడికల్, ఇంజనీరింగ్ తదితర కోర్సుల్లో సుమారు 6 లక్షల మంది విద్యార్థులు దేశ వ్యాప్తంగా పోటీ పరీక్షలకు విద్యా బోధన చేస్తున్నట్లు తెలిపారు. నవ్యాంధ్రప్రదేశ్లో విశాఖపట్నం నుంచి కడప వరకు పది బ్రాంచ్ లు తమకు ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో సుమారు 14 సంవత్సరాల నుంచి జాతీయ టాలెంట్ హంట్ (ఆంతే పేరుతో) పరీక్షను ప్రతి ఏడాది నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. 9వ తరగతి నుంచి ఇంటర్ సెకండ్ ఇయర్ వరకు చదువుతున్న విద్యార్థి విద్యార్థులు, ఈ టాలెంట్ టెస్ట్ (పరీక్ష)కు రాసేందుకు అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థి, విద్యార్థులు పరీక్షకు ఆన్లైన్, ఆఫ్లైన్ లలో నమోదు చేసుకోవాలని తెలిపారు. అక్టోబర్ 7వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆన్లైన్, ఆఫ్లైన్లో, స్లాట్‌ల విధానంలో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ కుమార్ మాట్లాడుతూ పరీ క్షలకు మూడు రోజులు ముందు వరకు దరఖాస్తు చేసుకునే అవ కాశం విద్యార్థులకు ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలోనిర్వాహకులురాజశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

కస్తూర్బా స్కూల్‌లో తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర -మర్రిపాడు : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో తెలుగు బాషా దినోత్సవ మరియు క్రీడా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ విద్యాలయంలో తెలుగు భాష పితామహులు గిడుగు రామమూర్తి పంతులు మరియు భారత హాకీ దిగ్గజ ఆట గాడు ద్యాన్ చంద్ చిత్ర పటానికి ఉపాధ్యాయులు మరియు విద్యార్థునిలా సమక్షంలో ప్రిన్సిపల్ లక్ష్మీదేవి పూలమాలాలువేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో ఏర్పాటు చేసిన తెలుగు భాష దినోత్సవం లో ఉపాధ్యాయునులు, విద్యార్థినిలకు తెలుగు భాష గొప్పతనాన్ని మరియు తెలుగు భాష విలువల ను తెలియజేశారు. అనంతరం విద్యార్థులు తెలుగుదనం ఉట్టిప డేలా తెలుగు భాషదినోత్సవసం దర్భంగా నృత్యాలు చేసి అలరించారు.

జనవాసాల మధ్య ఉన్న ఖాళీ ప్లాట్లను

పరిశుభ్రంగా ఉంచుకోవాలి: కమిషనర్

విశాలాంధ్ర - కార్పొరేషన్ నెల్లూరు: క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న పారిశుద్ధ్య నిర్వహణకు ప్రజలంతా తోడ్పడాలని, జనవాసాల మధ్య ఉన్న ఖాళీ ప్లాట్లను క్రమంతప్పకుండా వాటి యజమానులు శుభ్రం చేసుకుంటూ ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా సహకరించాలని కమిషనర్ కమిషనర్ వికాస్మర్మత్, సూచించారు.పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా 15 వ డివిజన్‌లోని అన్నపూర్ణ అపార్ట్మెంట్స్, బాలాజీ నగర్ మెయిన్ రోడ్డు, ఏ.సి నగర్ మెయిన్ రోడ్డు, గౌడ్ హాస్టల్ సెంటర్, రాంజీ నగర్, చిల్డ్రన్స్ పార్కు ప్రాంతాల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమిషనర్ మంగళవారం ఉదయం 6.30 గంట లకు పర్యవేక్షించారు. డివిజనుల పరిధిలోని స్థానిక సమస్యలపై అందు కున్న ఫిర్యాదులను కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు వివిధ సూచనలు జారీ చేశారు.భవన నిర్మాణ సామాగ్రిని రోడ్లను ఆక్రమిస్తూ ఉంచ రాదని, పట్టణ ప్రణా ళికా విభాగం నిర్దేశ కాలను భవన యజ మానులు పాటించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. స్థానికంగా ఉన్న దుకాణాల నిర్వాహకులతో మాట్లాడుతూ వ్యర్థాలను డ్రైను కాలువల్లో వేయరాదని, ప్రతీ దుకాణం బయట తడి, పొడి చెత్త సేకరణకు విధిగా డస్ట్ బిన్ లను తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. డస్ట్ బిన్‌లను ప్రజలకు కనిపించేలా షాపుల ప్రాంగణాల్లో ఉంచి, ఖాతా దారులు తప్పనిసరిగా వినియోగించేలా అవగాహన కల్పించాలని సూచించారు. వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగర వ్యాప్తంగా ఉన్న అన్ని డ్రైను కాలువల్లో పూడికతీత పనులను క్రమం తప్ప కుండా నిర్వహిస్తూ, సిల్టు వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా పర్యవేక్షించాలని అధికారులు, సచివాలయాల శానిటేషన్ కార్యద ర్శులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ, సూపర్వైజర్లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ లు, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజా యుద్దనౌక గద్దర్ సంస్మరణ సభ కరపత్రం ఆవిష్కరణ



విశాలాంధ్ర - కందుకూరు రూరల్: 29.08.2023 ఉదయం 11.00 గం. లకు నెల్లూరు జిల్లా,కందుకూరు పట్టణం ఎం.ఆర్.ఓ కార్యాలయ ప్రాంగణంలో ఒంగోలు ఎన్.టి.ఆర్ కలాపరిషత్ ఆడిటోరియంలో జరుగు ప్రజా యుద్ధ నౌక, సాంస్కృతిక దళపతి గద్దర్ సాంస్కృతిక సంస్మరణ సభ కరపత్రను సీనియర్ దళిత నాయకులు,రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి శ్రీ.పాలేటి కోటేశ్వరరావు గారు ఆవిష్కరించి ప్రజా ఉద్యమాలను ఆట,పాట ద్వారా చైతన్య పరచి సమాజంలో నిమిడి ఉన్న ఆర్థిక,సామాజిక అసమానతల దోపిడీని తన పాట ద్వారా చైతన్య పరచిన విప్లవ సాంస్కృతిక దళపతి గద్దర్ అని కొనియాడినారు. జస్టిస్ సినీనటులు అల్లావుద్దీన్ మాట్లాడుచు సమాజంలో ఆర్థిక దోపిడీకి గురౌతున్న పేద ప్రజలను చైతన్య పరచటానికి తన శరీరంలో బుల్లెట్లు ఉన్నపటికీ లెక్కచేయక ప్రజలను చైతన్య పరచిన విప్లవ మూర్తి గద్దర్ అని చెప్పినారు. సీనియర్ దళిత నాయకులు చనమాల వెంకటేశ్వర్లు మాట్లాడుచు అణగారిన వర్గాల విముక్తికి పూలే,అంబేద్కర్ సిద్ధాంతమే మార్గ మని నమ్మి తుదిశ్వాస వరకు నీలిజెండా సిద్ధాంతంను ప్రచారం చేసినారని తెలిపినారు.కార్యక్రమంలో సూరపోగు సుధాకర్,వడ్డెర సంఘ రాష్ట్ర నాయకులు కుంచాల సుబ్బారావు,ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు ముప్పవరపు రమేష్, మైనారిటీ విభాగ రాష్ట్ర నాయ కులు మొగలబేగ్ గాంధీ,వాల్మీకి సంఘ నాయకులు జి.నరసింహ రావు మరియు వివిద సంఘాల నాయకులు పాల్గొనినారు.

కోటూరుపాడు,బండెపల్లిలో గడప గడపకు మనప్రభుత్వంలో నేదురుమల్లి

విశాలాంధ్ర - రాపూరు: సిద్దవరంసచి వాలయం పరిధిలోని కోటురుపాడు,బండెపల్లి గ్రామాల్లో మంగళవారంగడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డు చైర్మన్, తిరుపతి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు వెంక టగిరి నియోజకవర్గ సమన్వ యకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి కిబ్రహ్మారథం పట్టిన ప్రజలు జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క రికి అందుతున్నాయంటూ జనం మెచ్చుకోలు ప్రతి గడపలో ఆప్యా యంగా పలకరించిన ప్రజలు దుష్ట చతుష్టయం ఎన్ని ఆరో పణలు చేసిన 2024లో జగనన్నకు అండగా ఉంటామని భరోసా గడపగ డపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి కోటురూ పాడు, బం డెపల్లి విచ్చేసిన వెంకటగిరి సమన్వకర్త అయిన నేదురుమల్లి రామ్ కుమా ర్‌రెడ్డికి గజమాలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిద్ద వరం స్థానికులు తిరుపతి పార్లమెంట్ ఎగ్జిక్యూ టివ్ సభ్యులు కయ్యూ రు చెంతురిమిరెడ్డి,రాపూరు మండల ప్రజా పరిషత్ వైస్ ఎంపిపి పో లంరెడ్డి పెంచలరెడ్డి,రాపూరు ప్రముఖులు బత్తిన పట్టాభిరా మిరెడ్డి, సిద్ద వరం మాజీ సర్పంచ్ కయ్యూరి మురళీ మోహన్ రెడ్డి,మూరం రెడ్డి మధుసూధన్ రెడ్డి, కలపాటి మధుసూధనరెడ్డి, మండల వైఎస్ ఆంసిపి నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు పండుగలో "గండికోట"

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: తెలుగు భాషాభివృద్ధికి, సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తూ, శ్రీ శ్రీ సాహి త్యం, వేమన, సుమతీ శతక పద్యాలను విద్యార్థులకు నేర్పిస్తున్న బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ రామచంద్రాపురం ప్రాథమి కోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన తెలు గు భాషా దినోత్సవంలో ప్రత్యేక ఆహ్వా నితులుగా మంగళవారం పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసంభరాలు మరి యు వినియోగదారుల వ్యవ హారా ల శాఖామంత్రి కారుమూరి నాగేశ్వరరావు, రాజమహేంద్రవరం పార్లమెంటు సభ్యు లు మార్గాని భరత్ రామ్, తెలుగు సంస్కృత అకాడమీ చైర్పర్సన్ నం ద మూరి లక్ష్మీ పార్వ తి, ప్రముఖ సాహితీవేత్త జక్కంపూడి విజయ లక్ష్మి, ఉప కులపతి కే. పద్మరాజు, రిజిస్ట్రార్ జి. సుధాకర్ ప్రత్యేకంగా అభినందించి ప్రశం సించారు. తెలుగు భాష దినోత్సవంలో పాల్గొన్న గండికోటను ఎం ఈఓఎం .దిలీప్‌కుమార్, రత్నం,ఉపాధ్యాయులు అభినందనలుతెలిపారు

ఆంధ్రప్రదేశ్ హియరింగ్ హ్యాండీక్యాప్డ్ ఉద్యోగుల అసోసియేషన్ వార్షికోత్సవం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ హియరింగ్ హ్యాండీక్యాప్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా శాఖ ఏర్పాటు చేసి ఏడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎనిమిదవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభవేళ ఏపీఎన్జీవోస్ అసోసియేషన్ భవనమునందు ఆంధ్రప్రదేశ్ హియరింగ్ హ్యాండీక్యాప్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి.కుమార్ అధ్యక్షతన ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శుల ఆధ్వర్యంలో సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి.కుమార్ మాట్లాడుతూ మేము ఏడు సంవత్సరములు మా అసోసియేషన్ ఇంత పటిష్టంగా ఉంది అంటే ఇంత ఉత్సాహంగా పూర్తి చేసుకున్నామంటే మా యొక్క యూనిటీ మరియు మేమంతా కలసి కట్టుగా ఉండడం వలన మాత్రమే సాధ్యమైందని అదేవిధంగా ప్రభుత్వం నుండి ప్రతి ఉద్యోగికి రావలసిన రాయితీలను సాధించుకోవాలంటే ఒకే యూని ట్‌గా ఉద్యోగులందరూ కలసికట్టుగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు కార్యదర్శి నాయుడు వెంకటస్వామి మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ 21వ రాష్ట్ర మహాసభలకు ఆంధ్రప్రదేశ్ హియరింగ్ హ్యాండీక్యాప్డ్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా ఆధ్వర్యంలో వారి వంతు వారు కూపన్లు ద్వారా రాష్ట్ర మహాసభలకు కొంత వారి శక్తి కొలది నగదును అందజేసినందుకు మరియు వారు రాష్ట్ర మహాసభలకు అధిక సంఖ్యలో వచ్చి హాజరైనందుకు ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నెల్లూరుజిల్లాశాఖ పక్షాన వారందరికీ ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కోశాధికారి బండారుపల్లి వెంకటేశ్వర్లు అసోసియేట్ అధ్యక్షులు నంది మండలం ఆంజనేయ వర్మ ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ ఉపాధ్యక్షులు నల్లగొండ మధు కేవీ కృష్ణ కుమార్ జిల్లా సంయుక్త కార్యదర్శులు లక్కాకుల పెంచలయ్య కడెం రాజేంద్రప్రసాద్ నెల్లూరు నగర అధ్యక్ష కార్యద ర్శులు చిలక రామకృష్ణారెడ్డి దేగల మార్కండేయులు హియరింగ్ హ్యాండక్యాప్డ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య కార్యదర్శి టి.గంగాధర్ రాష్ట్ర సభ్యులు మల్లేశ్వరరావు అదేవిధంగా వారి జిల్లా కార్యవర్గ సభ్యులు అందరూ హాజరైనారు అనంతరం ఎన్జీవో అసోసియేషన్ జిల్లా శాఖ పక్షాన రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులనుశాలువాలతో చిరు సన్మానం చేయడం జరిగినది

శ్రీ చైతన్య లో తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో మంగళవారం తెలుగు బాషా దినోత్సవాన్ని ఆర్ట్స్ విభాగంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కళాశాల డైరెక్టర్ పి.జానకి రామయ్యపాల్గొని తెలుగు భాషా దినోత్సవం ప్రాధాన్యతను, గ్రాంథిక భాషకు వ్యవహారిక భాష మధ్య గల తేడాను తెలియజేశారు. తెలుగు భాష ఔనత్యాన్ని తెలియ జేశారు. శ్రీకృష్ణదేవ రాయలు అంతటి వారు దేశభాషలందు తెలుగు లెస్స అని కొనియాడారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళా శాల ప్రిన్సిపల్ పి.వి.ఆర్, అర్థశాస్త్ర అధ్యాపకులు పి.కాంతారావు, బి.మాల్యాద్రి, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు బి.మోహన్ రావు, బి.కొండల్ రావు, వాణిజశాస్త్ర అధ్యాపకులు ఎస్కే.రఫీ, గణిత శాస్త్ర అధ్యాపకులు పి.వి ప్రసాద్ పాల్గొన్నారు.

ఇసుక అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోండి





విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: మండల పరిధిలోని మినగల్లు గ్రామంలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని అలాగే అక్రమ ఇసుక తవ్వకాలను నిలుపుదల చేయాలని కోవూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బుచ్చిరెడ్డిపాలెం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సుదీర్ కు వినతిపత్రం అందజేశారు అలాగే పోలీస్ స్టేషన్లో వినతిపత్రం అందజేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినగలలో అక్రమ పుస్తక తవ్వకాలకు ఎలాంటి అనుమతులు లేవని అనుమతులు అడిగితే బిల్లులపై నరసింహపురం బిల్లులు చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సోమవారం మినగలు ఇసుకరించులో పెద్ద ఎత్తున నిరసనలు చేపడుతుండగా పోలీసులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని నిరసన కార్యక్రమాన్ని నిలుపుదల చేయాలని అక్రమ ఇసుక తవ్వకాలు నిలిపివేస్తామని పోలీసులు చెప్పడం జరిగిందన్నారు మంగళవారం యదేచ్ఛగా ఇసుకతోకాలు జరుగుతున్నాయని ఆయన తాసిల్దార్ దృష్టికి తీసుకుని వెళ్ళగా ఈ విషయం నాకు తెలియదని నిన్న జరిగిన విషయం కూడా నా దృష్టికి తీసుకురాలేదని చెప్పడం జరిగిందన్న దినేష్ రెడ్డి తెలిపారు బుచ్చిరెడ్డిపాలెం తాసిల్దార్ మినగల్లు ఇసుక రిచ్ కు పర్మిషన్ ఏమైనా ఇచ్చారని అడగ్గా మేము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు అన్నారు మినగల్లు రీచ్ కు ఎలాంటి అనుమతులు లేవన్నారు సోమవారం బుచ్చిరెడ్డిపాలెం ఎస్సై సీఐ నిరసన కార్యక్రమాన్ని నిలుపుదల చేసి ఈ విషయంపై మండల మెజిస్ట్రేట్ కు అలాగే పై అధికారులకు తెలుపుతామని చెప్పారని ఈ విషయం మండల మెజిస్ట్రేట్ కు తెలపకపోవడం గమనార్హం అన్నారు రాష్ట్ర అధికారులకు మన జిల్లా అధికారులకు తెలిసిన అక్రమ ఇసుక తవ్వకాలు మండల తాసిల్దార్ కు తెలియదు తెలియదు అని చెప్పడం బాధాకరంగా ఉందన్నారు కొవ్వూరు శాసనసభ్యులు నలవరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కను సన్నల్లో ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు తాసిల్దార్ పోలీసులు కలిసి అక్రమ ఇసుక రీచ్ లో ట్రాక్టర్లకు టిప్పర్లకు మామూలు వసూలు చేస్తున్నారని అన్నారు మైనింగ్ శాఖ అధికారులు మండల అధికారులు జిల్లా అధికారులు కలిసి మినగలు ఇసుక రిచ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు మండలంలో జరుగుతున్న అక్రమ ఇసుక తవకాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అలాగే త్రవ్వకాలు ఆపాలని ఆపాలైన ప్రేక్షంలో తెలుగుదేశం పార్టీ తరఫున తవ్వకాలు ఆపే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు మినగల్లు ఇసుకరించుకు అనుమతులు లేకుండానే 40 నుంచి 60 అడుగులు దాకా పెద్ద పెద్ద మిషన్ లో పెట్టి వాళ్ల ఇష్టానుసారంగా ఇసుక తవకాలు జరుపుతున్నారని దాని ఫలితంగా భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని దీనివలన వరదలు వచ్చినప్పుడు నియోజకవర్గంలో కొన్ని గ్రామాలు ఒకటిన్నర సంవత్సరం క్రితం మునిగిపోయాయని అలాగే రైతులు నష్టపోయారని గ్రామాలలో ప్రజలు నానా అవస్థలు వద్దారన్నారు ఇలాగే వినగలుగు రీచ్ లో అక్రమ ఇసుక జరిగితే రావా రోజుల్లో పోయినసారి కంటే ఈసారి వరదలు వస్తే గ్రామ గ్రామాలే కొట్టుకో పై పరిస్థితి వస్తుందని దీనిపై జిల్లా అధికారులు రాష్ట్ర స్థాయి అధికారులు స్పందించి ఇసుక అక్రమ తవ్వకాలు జరుపుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకొని అక్రమ ఇసుక జరిపిన వారి మీద నష్టపహార చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య మండల అధ్యక్షులు ఎంవి శేషయ్య భర్తల హరికృష్ణ దుగ్గిచెట్టి హరినాథ్ రెండో వార్డ్ కౌన్సిలర్ కళ్యాణ్ రామానాయుడు మహేష్ దశరథ్ గోపి మహేందర్ తదితరులు పాల్గొన్నారు .

గ్రావెల్ మాఫియాపై ఆర్డీవోకు ఫిర్యాదు

- రెవెన్యూకు సంభందం లేదన్న ఆర్డీవో

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం రుద్రకోటలో భారీ ఎత్తున అక్రమంగా గ్రావెల్ తవ్వకాన్ని చేపడుతున్న విషయంపై పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ ఆర్డీవో శీనా నాయక్ కు ఫిర్యాదు చేశారు. అనుమతులు లేకుండా ఇష్టప్రకారం వందల మీటర్లు తవ్వకాలు చేస్తున్నారని ఆర్డీవో కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ తమకు మైనింగ్ కు ఎలాంటి సంబంధం లేదని, మైనింగ్ అధికారులకు ఈ విషయాన్ని తెలియపరుస్తానని చెప్పడంతో ఒక్కసారిగా అందరూ నివ్వెరపోయారు. ఈ సందర్భంగా పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ డివి జనల్ మేజిస్ట్రేట్ తమకు మైనింగ్ శాఖకు సంభంధం లేదు అని చెప్పడం దారుణమని, ప్రజా సమ స్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని వస్తే కనీసం కూర్చోమని కూడా చెప్పలేదన్నారు. ఏ శాఖకు వెళ్లినా తమకి సంబంధం లేదని అనడంఅన్యాయంగా ఉందని, గ్రావెల్ మాఫియాపై ఎంత దూరమైన పోరాడుతామని హెచ్చరించారు.

పసుపులేటిని కలిసిన రుద్రకోట యూత్

- మా భవిష్యత్ కోసం మీ వెంటే ఉంటామన్న యువత

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం రుద్రకోటకి చెందిన యువత పెద్ద సంఖ్యలో పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ ని మంగళవారం కలిశారు. స్థానిక పిఎస్ఆర్ కార్యాలయానికి చేరుకున్న యువత సుధాకర్ ని కలిసి తమ సమస్యలను తెలియజేశారు. ముఖ్యంగా అక్రమంగా తరలిపోతున్న గ్రావెల్, గ్రామంలో నెలకొన్న సమస్యలను వివరించారు. అలాగే యువత భవిష్యత్తు కోసం స్వచ్ఛందంగా పిఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడుతూ, భవిష్యత్తులో యువత అంతా పసుపులేటి వెంటే అడుగులు ఇస్తామని హామీ ఇచ్చారు. యువతే దేశానికి వెన్నెముకని, యువత తలుచుకుంటే సాధ్యం కానిది ఏదీ లేదని మీ అందరితో కలిసి ఎంతటి పోరాటం చేయడానికి అయినా తన సిద్ధమేనని పసుపులేటి సుధాకర్ అన్నారు. ఎల్లవేళలా కావలి నియోజకవర్గ ప్రజలకు, యువతకు అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.

జడ్పీలో గిడుగు వెంకట రామమూర్తి జయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో శ్రీ గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి వేడు కలు ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ శ్రీ గిడుగు వెంకట రామమూర్తి పంతులు చిత్రపటానికి పూల మాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ అధి కారులు జిల్లా పరిషత్ సిబ్బంది మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

విక్రమ సింహపురి యూనివర్సిటీలో తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: విక్రమసింహపురివిశ్వవిద్యాలయంలో తిక్కన సాహితీ పీఠం తెలుగు శాఖ ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి పంతులు 160 వ జయంతినితెలుగు భాషాదినోత్సవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి.విజయ ఆనంద్ కుమార్ బాబు పాల్గొని గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలవేసి గిడుగు రామ్మూర్తి తెలుగు భాషకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ సి.రాజారామ్, డాక్టర్ టి.విమల,డాక్టర్ కె.లక్ష్మీనా రాయణ రెడ్డి, డాక్టర్ వి.వెంకటేశ్వర్లు ఇతర విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

సిపిఐ బస్సుయాత్రకు తరలివెళ్లిన నాయకులు

విశాలాంధ్ర - మర్రిపాడు: దేశాన్ని కాపాడండి -రాష్ట్రాన్ని రక్షించండి అనే నినాదంతో సీపీఐ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ జిల్లాల్లో విస్తృతంగా పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటున్నారు.ఈ బస్సు యాత్ర మంగళవారం నెల్లూరు కి చేరుకొని నాయకులు ప్రశంగి స్తారు. కార్యక్రమం విజయవంతం చేయడానికి మర్రిపాడు మండలం నుంచి సీపీఐ మండల రైతు సంఘం అధ్యక్షులు గంగినేని నారాయణ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సభకు తరలి వెళ్లారు. రాష్ట్ర కార్యదర్శి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ జిల్లా నలుమూలల నుంచి సిపిఐ నాయకులు, కార్యకర్తలు సభకు బయలుదేరి విజయవంతం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర - అనుమసముద్రంపేట: ఏ.ఎస్.పేట మండలం లో ఉన్న పలు కార్యాలయాల్లో పాఠశాలల్లో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు .మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ శ్రీమతి బి.పద్మజా రెడ్డి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో ఆధ్వ ర్యంలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఏ.ఎస్.పేట మం డల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బి. పద్మజారెడ్డి తెలుగుతల్లి విగ్రహానికి , గిడుగు వెంకట రామ మూర్తి పంతులు చిత్రపటానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి సి.శ్రీనివాసులు, హెడ్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహ కులు వెలగపాటి వెంకటేశ్వర్లు, కే.జి.బి ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ఏ.పి. ఓ. నారాయణ, ఈసీ నవీన్,కే.జి.బి.వీమహిళాఉద్యోగులు,ఎంపీడీవోకార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బందిపాల్గొన్నారు.

ఉపాధి హామీ సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - జలదంకి: జలదంకి మండలంలో ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి మాల్యాద్రి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన జలదంకి తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. 9 ,10 వారాల నుంచి ఉపాధి హామీ కూలీలకు చేసిన పనికి కూలీ అంద లేదన్నారు. తీవ్ర వర్షాభావం వలన వ్యవసాయ పనులు లేక వ్యవసాయ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంవత్సరానికి ఒక్కొక్కరికి 200 పని దినాలు కల్పించాలని అన్నారు. రోజుకు 600 వేతనం ఇవ్వాలన్నారు. కేశవరం గ్రామంలో మూడు సంవత్సరాలుగా ఉపాధి హామీ పనులు జరగలేదన్నారు. జలదంకి తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు

రాపూరు బాలికోన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర - రాపూరు: రాపూరులోని ప్రభుత్వ బాలికోన్నత పా ఠశాల లో మంగళవారంతెలుగు భాషాదినోత్సవాన్ని పురస్కరించుకొని గిడుగు రామ్మూర్తి జ యంతిని పాఠశాల ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పిల్లలకు వివిధ రకాల పోటీలునిర్వహించారు. విద్యార్థినులు వివిధరకాల సాంప్రదాయం దు స్తులతో, వివిధ రకాల రుచికర మైన సాంప్రదాయ వంటకాలతో పండగవాతావరణాన్ని నెలకొల్పారు.భాష అంటే చదువు మాత్రమే కాదనిమన వేషదార ణ, సంప్రదాయాలు, సంస్కారం అన్నీ కూడా భాషలో అంతర్భ గాలే నని తెలుగు ఉపాధ్యా యులు మానసగ,గీత పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు లీలా కుమా ర్, తదితర ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

రసాభసాగా సాధారణ సర్వసభ్య సమావేశం



విశాలాంధ్ర - కలిగిరి: మండల కేంద్రమైన కలిగిరిలోని మండల ప్రజా పరిషిత్ కార్యక్రమంలో ఎంపీపీ మెట్టుకూరి శిరీష, మండల జడ్పీటీసీ పాలూరి మాల్యాద్రి రెడ్డి అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది.మండల అభివృద్ధికి సంబందించిన విషయాలు చర్చించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ, టీడీపీ సర్పంచ్‌లు వెంగపనాయుడు,మాధవ మధ్య అభివృద్ధి పై వాదోపవాదాలు జరిగాయి. అధికార పార్టీ నాయకులు మాటలు విని అధికారులు టీడీపీ సర్పంచ్ ల హక్కులను కాలారాస్తున్నరని,కేంద్ర ప్రభుత్వం పంచాయతిలకు ఇచ్చిన నిధులను ఈ వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని,పంచాయతి లాలో పారిశుధ్య కార్మికులకు, జీతాలు ఇవ్వటానికి కూడా డబ్బులు లేక, మురుగు కాలవులు క్లిన్ చేయటానికి, బ్లీచింగ్ చల్లడానికి నిధులు లేక ఇబ్బందిపడుతుంటే అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పడం సరికాదున్నారు.గ్రామాలలో గత టీడీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి కానీ వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఎక్కడ? గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి పై ఈ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పై చర్చకు సిద్ధమా అని టీడీపీ సర్పంచ్ లు సవాల్ విసిరారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ కళాదర్ రావు, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు, పాల్గున్నారు.

విశ్వం పాఠశాలలో వైభవంగా తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర - కలువాయి : తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటిచెప్పిన మహనీయుడు గిడుగు రామమూర్తి అని విశ్వం పాఠశాల కరస్పండెంట్ ప్రసాద్ కొనియాడారు.మంగళవారం మండలకేంద్రంలోని విశ్వం పాఠశాల నందు గిడుగు వెంకట రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు భాష దినోత్సవాన్ని పాఠశాల ఘనంగా నిర్వహించారు.భావితరాలకు తెలుగు భాష సంపదను అందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులు వివిధ కవుల, కవయిత్రుల వేషాలు ధరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య,ఉపాధ్యాయులు లక్ష్మి నారాయణ, సుప్రజ, పద్మాకర్, మనోజ, తదితర ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలి

- బస్సు ప్రచార జాతాలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ధ్వజం

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ బస్సు యాత్రకు ఘన స్వాగతం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలం భిస్తున్నాయని,సిపిఐ బస్సుయాత్ర నెల్లూరు నగరం విచ్చేసిన సందర్భంగా ఏబీఎం స్కూల్ కాంపౌండ్ నుంచి సిపిఐ జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో ఆధ్వర్యంలో మంగళవారం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రాన్ని రక్షిం చండి.. దేశాన్ని కాపాడండి అనే నినాదంతో ఆగస్టు 17న విశాఖపట్నంలో ప్రచార జాత (బస్సు యాత్ర) ప్రారంభమైన విషయం తెలిసిందే. ఆ జాత నగర సరిహద్దు ప్రాంతం సాలు చింతల, ఆత్మ కూరు బస్టాండ్, ఏబీ ఎం స్కూల్ కాంపౌండ్, కనకమ హాల్, వి ఆర్ సి సెంటర్ ల మీదుగా టౌన్ హాల్ వరకు చేరుకుంది. ఆ యాత్రతోపాటుగా ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం లక్షల కోట్లను దోచుకుంటుందని ఆరోపించారు. నిరుద్యోగులకు ఉద్యో గాలు కల్పిస్తామని, రైతుల ఆదాయం పెరిగేలా విధి విధానాలను రూప కల్పన చేస్తామని గత ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం గత ఎన్నికల్లో హామీ ఇచ్చిందని తెలిపారు. ఆ ఎన్నికల హామీలను నీరు కార్చిందని విమర్శించారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగ సమస్య తాండవిస్తుందని, రైతాంగం గిత్తుబాటు ధర అందక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రం గాలలో వైఫల్యం చెందిందని ఎద్దేవా చేశారు. కార్పొరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం తొత్తుగా వ్యవహరిస్తూ ఉందని విమర్శించారు. దాంతో ప్రైవేటు సంస్థలు లబ్ధి చేకూర్చేలా కేంద్ర ప్రభుత్వ విధివిధానాలు ఉన్నాయని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుడైన చంద్రబాబు నాయుడు కేంద్రంలో మోడీ సక్సెస్ బాటలో వెళ్తున్నాడని ప్రకటించడం సరికాద న్నారు. మోడీ సక్సెస్ ఏంటో చెప్పాలని ప్రశ్నిం చారు. మతాలకు మధ్య చిచ్చు పెట్టడం సక్సెస్సా అని ప్రశ్నించారు. మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న దాడులపై ఆయన స్పందించి, ఆ రాష్ట్రంలో పర్యటించారని ప్రశ్నిం చారు. అలాగే ప్రభుత్వం ఇసుక, మైనింగ్ ఇస్తానుసారంగా దోపిడీకు పాల్పడుతుందని ఆరోపించారు. ముఖ్యంగా లిక్కర్‌పై అధిక ధరలతో దోపిడీకి పాల్పడుతుందని ఆరోపించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వైసిపి ప్రభుత్వం సామాన్యులపై మోయలేని విధంగా అధిక ధరలను పెంచిందని విమర్శించారు. అధిక ధరల కారణంగా పేద మధ్య తరగతి ప్రజలు రాష్ట్రంలో జీవించలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నెలలో ముంబైలో సమావేశం జరగనుందని ఆసమావేశంలో ప్రతి పక్ష పార్టీలు ఏకమై కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్ని కల్లో ఓడిస్తామని ధీమా వ్యక్తంచేశారు. నవ్యాం ధ్రప్రదేశ్లో రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభు త్వానికి ప్రజలు తగిన బుద్ధిచెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నెల్లూరు జిల్లా ఇన్చార్జి డి.జగదీష్, ఏఐటీ యూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్. వెంక టసుబ్బయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సహాయకార్యదర్శి పి.మాలకొం డయ్య, సిపిఐ నగర కార్యదర్శి అరిగెల సాయి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఎంఎల్ నారా యణ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు జయలక్ష్మి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్ర, ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు చంద్ర నాయక్, పెంచల య్య, సిపిఐ నెల్లూరు జిల్లా సీనియర్‌నాయకులు మముజుల దశధర్‌రామయ్య, వి.రామరాజు జిల్లా మహిళా సంఘం నాయకురాలుకే వినోదమ్మ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుసిరాజ్, షాన్వాజ్, నందయ్య సురేష్, ఆనంద్, రమణయ్య, నాగరాజు, ఏఐఎ స్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్కే మస్తాన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు కేఆంజనే యులు, ముక్తి యార్, చేనేత సంఘం జిల్లా అధ్యక్షులు పముజుల హరి, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, తది తరులు పాల్గొన్నారు. నెల్లూరు నగరంలో జరిగిన ఈ భారీ ర్యాలీకి జిల్లా నలుమూలల నుండి కార్య కర్తలు అధిక సంఖ్య లో మహిళలు కూడా పాల్గొనడంటవిశేషం.

సంయుక్త ఆధ్వర్యంలో కేజిబివి విద్యార్థులకు ఆటల పోటీలు

విశాలాంధ్ర - కావలి: అంతర్జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణ పరిసర ప్రాంతమైన ముసునూరు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు ఉన్న బాలికలకు ఆటల పోటీలు నిర్వహించి నెల్లూరు కు చెందిన కె.శ్రీనివాసరావు - యన్ సి లలిత దంపతుల కుమారుడు జైసాయిరాంభావన్ జ్ఞాపకార్థంగా బహుమతులను అందజేయడం జరిగింది. చిన్నారులు తెలుగుభాష గొప్పతనాన్ని చాటి చెప్పే పాటలను ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు, సంయుక్త సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవి కుమార్, దాతలు కె.శ్రీనివాసరావు - యన్ సి లలిత దంపతులు, దాత కుటుంబ సభ్యులు స్టెల్లా, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాదర్ భాషా, సంస్థ సభ్యులు యమ్ వి యన్ ప్రసాద్ రావు, కెజిబి విద్యాలయం ప్రిన్సిపాల్ సంధ్య రాణి పాల్గొని ఆటలు పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్య రాణి మాట్లాడుతూ నేడు అంతర్జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి మంచి బహుమతులు అందజేసిన దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. సంయుక్త సేవా సంస్థ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న డాక్టర్ బెజవాడ రవి కుమార్ మాట్లాడుతూ కెజి బి విద్యాలయంలో అంతర్జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా సంయుక్త సేవా సంస్థ ద్వారా ఆటలు పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. పిల్లలు ఆటలతో పాటు విద్యలో కూడా విజయం సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు. ఆటల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన 18 మందిని అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రక్త దాతలు సంజీవ పర్వత మొక్కలు : కరస్పాండెంట్ రామయ్య

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : ఒంగోలు ప్రభుత్వ జనరల్ వైద్యశాల మంగళవారం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 56 యూనిట్ల రక్తం సేకరించినట్లు బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డా మనహేష్ వెల్లడించారు. రక్తనిల్వలు తగ్గిన తరుణంలో పెద్ద ఎత్తున ప్రకాశం విద్యా ర్థులు చేసిన రక్తదానం ఎనలేనిదిగా ఆయన అభివర్ణించారు. బ్లడ్ బ్యాంక్ కౌన్సిలర్ జి. సుధ మాటాడుతూ ఒక్కో రక్తపు బొట్టు అమృత ధారగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా కరెస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లా డుతూ రక్తదానం చేసిన విద్యార్థులు సంజీవని పర్వత మొక్కలుగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంతో ఖ్యాతి గడించారని కాలేజి సాంకేతిక (టెక్నికల్) డైరెక్టరు డా. కె. విజయ శ్రీనివాస్ ప్రసంసించారు. విద్యార్థులు సునీల్ కుమార్ , హయత్ భాషా ప్రత్యూష, శ్రావణి లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రకాశం .హరిబాబు, మీరావలి, ఆఫీసరు . ఏడుకొండలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పిఎం విశ్వకర్మ పథకంపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించిన పీఎం విశ్వకర్మ పథకం పై, హస్త కళాకారులందరూ అవగాహన కలిగి ఉండాలని, నెల్లూరు జిల్లా విశ్వకర్మ కౌసల్య యోజన సెల్ కన్వీనర్ ఆర్కాట్ కుమార్ మంగళవారం ఒక పర్యటనలో తెలిపారు. సెప్టెంబర్ 17 తేదీన విశ్వకర్మ జయంతి రోజున ఈ పథకం ప్రారంభం కానుంది తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న 18 రకాల చేతి వృత్తి దారులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. విశ్వకర్మ పేరును గుర్తించి విశ్వకర్మ భగవాన్ కి, విశ్వకర్మలకు గుర్తింపు తెస్తున్న నరేంద్ర మోడీకి, విశ్వకర్మ కౌశల్ యోజన సెల్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.

ఓటర్లు జాబితాలో లోపాలు లేకుండా సరిదిద్దాలి

విశాలాంధ్ర - ఉదయగిరి: స్థానిక నియోజకవర్గం లోని ఓటరు జాబితాలో ఎలాంటి లోపాలు లేకుండా సరిదిద్దుల చర్యలు తీసుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారిని సువర్ణమ్మ సివిల్ సప్లై విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ ఎం.వి సుధాకర్ లు పేర్కొన్నారు. ఓటర్ల జాబితా పై లోపాలు ఉంటే బాధ్యులపై చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఓటర్ల జాబితాపై ఏఈఆర్ఓ లు పర్యవేక్షకులు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జగదీష్ బాబు పలు మండలాల తహసిల్దార్లు పర్యవేక్షకులు రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మద్దూరుపాడులో పర్యటించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కావలి: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఒకటవ వార్డు మద్దూ రుపాడు లో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు, ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ 4 సంవత్స రాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు ఎమ్మెల్యే వివ రించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్థానిక వైసిపి నేతలు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: పెనుబల్లి జడ్పీ హైస్కూల్ నందు ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం మరియు తెలుగు భాషా దినోత్సవం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరము రాష్ట్రస్థాయిలో బాక్సింగ్ క్రీడ నందు బాక్సింగ్ క్రీడ నందు బాక్సింగ్ క్రీడ నందు 14 మంది విద్యార్థులు పాల్గొని రెండు సిల్వర్ మెడల్స్ ఒక బ్రాంచ్ మెడల్ ని సాధించడం జరిగింది. బాక్సింగ్‌లో కూడా అనేక పథకాలు సాధించడం జరిగింది వారిని ఘనంగా సత్కరిస్తూ పాఠశాల స్థాయిలో అనేక క్రీడాంశాలలో పోటీలు నిర్వహించి వారికి గెలుపొందిన వారికి మెడల్స్ ను జరిగింది అదే విధంగా తెలుగు భాష యందు అనేక కార్యక్రమాలు నిర్వహించి ఆయా కార్యక్రమాలలో బహుమతి పొందిన విద్యార్థులకు ఘనంగా సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో స్థానానికి చేరుకోవాలని మంచి గుణగణాలను పెంపొందించుకోవాలని స్పోర్ట్స్ మెన్షిప్ లక్షణాలను పెంపొందించుకోవాలని మరియు చదువులో రాణించాలని విద్యార్థులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు మరియు ఎన్ హరిత , జి సుచిత్ర ఎస్.కె దావూద్భాషాలు రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించి సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ వారు బహుకరించినటువంటి స్పోర్ట్స్ టాలెంటెడ్ ప్లేయర్స్ అవార్డుకు ఎంపికైనారు వీరిని ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఆశీర్వదించడం జరిగింది.

టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : టి.ఆర్ .ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు తెలుగు విభాగం వారి ఆధ్వ ర్యంలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. సెకండ్ బిఎస్సి విద్యార్థిని సిహెచ్. స్రవంతి బృందం వారి మా తెలుగు తల్లికి మల్లెపూదండ గేయా లాపనతో ఈ కార్యక్రమం ప్రారంభించబడింది.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ నరేంద్ర ఏడుకొండలు, తెలుగు విభాగాధిపతి డాక్టర్ కె.సుజాత, తెలుగు అధ్యాపకులు షేక్ షానాజ్ బేగం నిర్వహించారు .కార్యక్రమంలో పలువురు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - వలేటివారిపాలెం: మండలంలోని చుండి ఆదర్శపాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం మరియు క్రీడా దినోత్సవాలను ప్రిన్సిపాల్ శ్రీ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో విద్యాశాఖ ఆదే శాల మేరకు ఈ నెల 24నుంచి 28వరకు విద్యార్థులకు సామెతలు,కవితల పోటీలు క్విజ్ పోటీలు వ్యాచరచన మరియు పద్యపఠన కార్యక్రమాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీ వెంకటేశ్వర్ మరియు ఉపాధ్యాయసిబ్బంది,గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఆహారం పంపిణీ

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని శివరామ సుబ్బయ్య కాలనీ మరియు పెంకుల ఫ్యాక్టరీ గిరిజన కాలనీలో నివసిస్తున్న కడు నిరుపేద కుటుంబాలకు మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్ కుమార్ రాయపాటి ఆధ్వర్యంలో ముసునూరు ఇందిరమ్మ కాలనీ కి చెందిన షేక్ నసీమా సందాని కుమారుడు షేక్ షాకీర్ హుస్సేన్ పుట్టినరోజు సందర్భంగా బిర్యాని పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దిలీప్ కుమార్ రాయపాటి మాట్లాడుతూ పేదలకు మీకోసం స్వచ్ఛంద సేవాసంస్థ చేస్తున్న సేవలను గుర్తించి సంధాని తన కుమారుడు షేక్ షాకీర్ పుట్టినరోజును పురస్కరించుకొని వృధా ఖర్చులు చేయకుండా పేదలకు ఒక్కపూటైనా ఆకలి తీర్చాలనే ఆకాంక్షతో, ఆశయంతో బిర్యాని పంపిణీ చేయాలని సంస్థను కోరడం చాలా సంతోషమని, సందాని పేదలని ఆదుకోవడంలో ఎప్పుడూ ముందుం టాడని ఇటువంటి కార్యక్రమాలు అనేకం చేస్తే ఆ దేవుడు తన కుటుంబానికి మేలు చేస్తాడనే భావంతో ఉన్నారని అందులో భాగం గానే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కాలనీలో నివసించే ప్రతి పిల్లవాడిని వారి తల్లి దండ్రులు తప్పక పాఠశాలకు పంపించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ముస్లిం పెద్ద నజీర్, మీకోసంసంస్థ అధ్యక్షులు ఆవులమంద శ్రీనివాసులు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

దేవాలయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలి

- పట్టణ బిజెపి అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం

విశాలాంధ్ర - కావలి: దేవాలయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని పట్టణ బిజెపి అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం పిలుపుని చ్చారు. హిందూ దేవాలయాల పాలకమండల్ల లో అన్యమతస్తులను, నిందితులను నియమించడాన్ని నిరసిస్తూ మంగళవారం బిజెపి కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని మద్దూరుపాడు నందు గల శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద రెండవ రోజు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ హిందూ దేవాలయాల పాలక మండలిలో అన్యమతస్తులను, నిందితులను నియమించడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి ఆదేశానుసారం రెండవ రోజు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్యమతస్తులను నియమించడానికి వ్యతిరేకిస్తూ కావలి పట్టణ వ్యాప్తంగా వివిధ దేవాలయాల వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

మరో కేజీఎఫ్‌గా రుద్రకోట తిప్ప

అనధికారికంగా వందల మీటర్లలో తవ్వకాలు - గ్రామస్తులతో కలిసి పరిశీలించిన పసుపులేటి

ఎమ్మెల్యే, ఆర్డీవో, పోలీసు కనుసన్నల్లోనే గ్రావెల్ మాఫియా - ఇక పై సమరమే అంటూ పసుపులేటి సంచలన వ్యాఖ్యలు



విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం రుద్రకోట జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న తిప్ప పై అక్రమంగా వందల మీటర్లు ఇష్టానుసారంగా గ్రావెల్ తవ్వేశారన్న విషయాన్ని పల్లె పల్లెకు పసుపులేటి కార్యక్రమం ద్వారా రుద్రకోటకు వెళ్లిన సుధాకర్ కు స్థానికులు వివరించారు. దీంతో సోమవారం రాత్రి పసుపులేటి సుధా కర్ అక్కడికి చేరుకొని లోడింగ్‌కి సిద్ధంగా ఉన్న టిప్పర్‌ని పట్టుకుని కావలి రూరల్ పోలీస్ స్టేషన్లో అప్పగించారు. అనంతరం మంగళ వారం ఉదయం గ్రావెల్ తవ్వకం చేపడుతున్న ప్రాంతానికి చేరుకొని స్థానికులతో కలిసి పరిశీలించారు. మరో కేజీఎఫ్ ను తలపించేలా ఈ ప్రాంతం ఉందని, రిషికొండ నుంచి రుద్రకోట వరకు కొండల్ని, నేలను ఇష్టప్రకారంగా తవ్వేసి కోట్లు దోచుకుం టున్నారని మండిపడ్డారు. గడపగడపకు తిరగడం కాదని, దమ్ముంటే ఇక్కడికి వచ్చి స్థానికులకు సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి సవాల్ విసిరారు. భారీ ఎత్తున అక్రమంగా గ్రావెల్ తవ్వుతుంటే పోలీసు, రెవిన్యూ, మైనింగ్, ఇతర శాఖల అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కనుసనల్లో తవ్వకాలు జరుగుతుంటే ఆయా శాఖల అధికారులు ఎందుకు పట్టించుకో వడంలేదని ప్రశ్నించారు. గ్రామస్తులు నోరు తెరిచి ఇదేంటని ప్రశ్నిస్తే... అక్రమంగా కేసులు పెట్టి, నోరు తెరవలేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ఇకపై నియోజకవర్గం మొత్తం తాను విస్తృతంగా పర్యటిస్తానని, ఎక్కడ గ్రావెల్ తవ్విన చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని, దీనిపై స్థానికులు, గ్రామస్తులతో కలిసి ఎంతటి దూరమైనా పోరాడ డానికి తాను సిద్ధంగా ఉంటానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు.